## కుంగిన కట్టమని అగ్రహారం బ్రిడ్జి రాకపోకలకు అంతరాయం

**విశాలాంధ్ర చీడికాడ** ఇటీవల వల కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలో కట్టవాని అగ్రహారం బ్రిడ్జి గురువారం రాత్రి కృంగి పోయింది దీంతో సుమారు 15 గ్రామాలకు చెందిన ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం ఎర్పాడింది ఈ బ్రిడ్జిని 20 సంవత్సరాల క్రితం విశాఖ డైరీ మండలానికి చెందిన పాల సంఘాల నిధులతో నిర్మించారు ఈ బ్రిడ్జిపై నుండి బరువైన వాహనాలు రాకపోకలు సాగించడం బ్రిడ్జి చు ట్టూ ఇసుకలు తీయడం వల్ల గుంతలు ఏర్పడ్డాయి దీంతో బ్రిడ్జి కుంగిపోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు అధికారులు స్పందించి ప్రజలు రాకపోకలు సాగించడానికి తక్షణమే బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయకుండా ఎంపీలు అడ్డుకోవాలి

**విశాలాంధ్ర, కె.కోటపాడు** : విశాఖ ఉ క్కును కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రైవేటీకరణ జరగకుండా రక్షించుకుంటామని, హామీలు గుప్పించా రని , ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీ కరణ వేగవంతం చేస్తుందని దీన్ని జరగ కుండా మన రాష్ట్ర ఎంపీలందరూ అడ్డుకోవాలని సిఐటియు మండల కార్యదర్శి యర్రా దేముడు డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి అర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కోసం రాష్ట్ర ఎంపీలు అందరూ ఆ ప్లాంట్ కు సొంతగనులు ఇవ్వాలని కేంద్ర ఉక్కు శాఖ మంత్రిని అభ్యర్థించడం విచిత్రంగా ఉందన్నారు . విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రత్యక్షంగా 30 వేలు మందికి పరోక్షంగా లక్ష మందికి ఉపాధి కల్పిస్తుందని , రాష్ట్ర ఆర్థిక వనరుగా పేరుందిన స్టీల్ ప్లాంట్ ను బిజెపి ప్రభుత్వం 100% ప్రైవేటు కరణ చేస్తానని రాష్ట్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి పార్లమెంట్లో వెల్లడించారని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ఆంధ్ర ప్రజలకు మోసం చేస్తుందని ఉత్తరాంధ్రవాసులందరూ ప్రైవే టీకరణ జరగకుండా పోరాడాలని ఎర్ర దేవుడు పిలుపునిచ్చారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**విశాలాంధ్ర - కే కోటపాడు** : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు స్పష్టం చేశారు. స్థానిక మండల పార్టీ అధ్యక్షురాలు పైలా అమ్మాజీ స్వగృహంలో శుక్రవారం బీజేపీ మండల పార్టీ నాయకుల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పరమేశ్వర రావు మాట్లాడుతూ క్రమశిక్షణ గల పార్టీ కార్యకర్తలుగా మనమంతా కూటమి ధర్మాన్ని పాటిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఇప్పటినుండే ప్రతి బూత్ కి కమిటీలు వేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను, బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం సాధించిన విజయాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలనికోరారు. బిజెపి సీనియర్ నాయకులు చల్లా సత్యనారాయణమూర్తి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కోటాన ఈశ్వరరావు, దొగ్గ ఈశ్వర ప్రసాద్, శరగడం సన్యాసినాయుడు, ఇమంది సన్యాసిరావు, జనపరెడ్డి సూర్యనారాయణ, దొగ్గ రమణ గజ్జి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ

**విశాలాంధ్ర నాతవరం.** మండలంలోని ఎరువుల దుకాణాలపై శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి బి. మోహన్ రావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తాండవ జంక్షన్‌లోని శ్రీ గణేష్ సాయి ఎంటర్ప్రైజెస్ మరియు నాతవరంలో వెంకట దుర్గా ట్రేడర్ దుకాణాలలో తనిఖీ నిర్వహించారు. పలు రికార్డులను పరిశీలించి గ్రౌండ్ బ్యాలెన్స్ తనిఖీ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ మండలంలో 411 టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, 129 టన్నులు యూరియా ఉందని అన్నారు. రైతులు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. పశుగ్రాసము కు సంబంధించి నానా యూరియా రికమెండ్ చేయాలని డీలర్స్, రైతులకు సూచించడం జరిగింది. జిల్లా అధికారి వెంట మండల వ్యవసాయ అధికారి జి. సుగుణ, మరియు వ్యవసాయ సలహా సంచాలకులు కే .ఉమా ప్రసాద్ అన్నారు.

## వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

**విశాలాంధ్ర నక్కపల్లి,** మండలంలో సారిపల్లి పాలెంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత నివాసంలో శ్రావణ మాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు అత్యంత వైభ వంగా నిర్వహించారు. సుమారు ఎనిమిది వేలమంది మహిళలు పాల్గొని, భక్తిశ్రద్ధలతో వ్రతాలు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక వేదికను ఏర్పాటుచేసి అమ్మవారిని ఆశీనులను చేసి అష్టోత్తర శతనా మావళితో పూ జలు నిర్వహించారు. వ్రత విశిష్టతను వేద పండితులు వివరించగా, హెూం మంత్రి అనిత మహిళ లందరితో కలిసి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ముత్తయిదువులకు, మహిళలకు మంత్రి వస్త్రాలను బహూకరించి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతం అంటే మహిళలకు పెద్ద పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ సతీమణి లావణ్యదేవి,అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు సతీమణి అరుణ, పాయకరావుపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ భూములోకి నీరు పారాకుండా మధుమ మూసివేత

**విశాలాంధ్ర చీడికాడ** తమను నష్టపరిచాలని ఉద్దేశంలో మండల రెవెన్యూ పరిధిలో ఉన్న తమ వ్యవసాయ భూమిలోనికి నీరు పారకుండా సమీప కొందరు రైతులు మధుమను మూసివేసినారని బండారు దేవుడినాయుడు అన్నారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని పాప చెరువు క్రింద తమ వ్యవసాయ భూమిలో కోళ్ల ఫారం కలిగి ఉన్నానని ఆ ఫారంనకు సుమారు 15 సంవత్సరాల క్రితం సుమారు గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు.ఆ రోడ్డులో కొంత భాగం తమ సొంత భూమిలో ఏర్పాటు చేసామని తెలిపారు మధుమద్వారా ప్రవహించే నీరు తమ మడిద్వారా పారుతున్నదని తమను ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశంతో మధుమను మూసివేసి మడి గట్టును త్రవ్వ రని తెలిపారు ఈ విషయమై విచారణ జరిపించే తమకు న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసామన్నారు ఈ కార్యక్రమంలో తమడపుప్రసాద్ తమడపు లక్ష్మి బొడ్డు సత్యవమ్మ బోడ్డు కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వివరించండి

### -రచ్చబండ కార్యక్రమంలో వైసీపీ ఇంచార్జ్ ధర్మశ్రీ

**విశాలాంధ్ర-రాంబిల్లి** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెర వేర్చాలని ప్రభుత్వ మాజీ విప్, ఎమ్మెల్యే, యలమంచిలి నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ కరణం ధర్మశ్రీ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలో కొత్తపట్నం, వాడ నర్సాపురం,గోవిందపాలెం గ్రామాల్లో బాబు షూరిటీ-మోసం గ్యారంటీలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్లు తీసేసి, వారికి అన్యాయం చేసిందన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే కన్నబాబు రాజు గ్రామాలను తొలగించే వరకు పైడమ్మ ట్యాంక్ జోలికి వెళ్లద్దని ఎందుకంటే ఆ చుట్టుపక్కల గ్రామాలకు ఆ చెరువు జీవనోపాధని చెప్పారు.ప్రస్తుత ప్రభుత్వం కూడా ఆ గ్రామాలను తరలించేంతవరకూ ఆ చెరువు విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోకూడదని డిమాండ్ చేశారు.ఎన్ ఎ ఓ బి ప్రాజెక్ట్ నిర్మాణం వలన వాడ నర్సాపురం నిర్వాసితులకు కంపెనీలలో ఉద్యోగాలు ఇవ్వాలన్నారు.డ్రెడ్జింగ్ వలన చేపల వేటకు అంతరాయం కలిగినందున మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళి వచ్చుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు.ఆయా గ్రామాల్లో ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ రాజన్న రాజ్యం మరలా వస్తుందని,అక్కచెల్లెమ్మలందిరిని జగనన్న ముఖ్యమంత్రి అయ్యాకా మరలా అక్కున చేర్చుకుని సంక్షేమ పథకాలు అమలు చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దూళి నాగరాజు,మండల వైసీపీ అధ్యక్షులు పి.కిషోర్ రాజు,సీనియర్ నాయకులు జి.శ్రీనుబాబు,ప్రచార కమిటీ చైర్మన్ కొవిరి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపురంలో తాగునీటి సమస్య

### కాంట్రాక్టర్ల మధ్య సమన్వయ లోపం

**విశాలాంధ్ర, పాయకరావుపేట.** మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో కాంట్రాక్టర్ల మధ్య సమన్వయ లోపం కారణంగా ప్రజలు తాగు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెల రోజులుగా ప్రజలు తాగునీటి సమస్యతో అల్లాడుతున్న, సంబంధిత కాంట్రాక్టర్లు గానీ, అధికారులు గానీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయిలు వేసినప్పటికీ వాటికి నీటి సరఫరా అందించలేదు. శ్రీరాంపురం గ్రామానికి మెయిన్ లైన్ పైప్ లైను పనులు ఒక కాంట్రాక్టర్ చేయగా, వీధుల్లో ఇంటింటికి కుళాయిలు వేసి నీటిని అందించే పనులు మరో కాంట్రాక్టర్ చేస్తున్నారు. అయితే కాంట్రాక్టర్ల మధ్య సమన్వయ లోపం కారణంగా గ్రామంలో కొన్ని ప్రాంతాలలో నీటి సరఫరా అందటం లేదు. ముఖ్యంగా గ్రామంలోని మెరక వీధి, వల్లపు వీధి, గొల్లపేట లలో గత నెల రోజులుగా అక్కడ ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుళాయిల నుంచి తాగునీరు రాకపోవడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని ఇంటింటికీ వేసిన కుళాయిల ద్వారా తాగునీరు అందించాలని బప్పన అమ్మాజీ, కర్రి లక్ష్మి, గంగిరెడ్డి లోవమ్మ, గంగిరెడ్డి దేవి తదితరులు కోరుతున్నారు. ఈ విష యమై సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తాగు నీటి సమస్య లు ఉన్నట్లు సంబంధిత అధికా రులకు తెలియజేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా గ్రామా లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మండల పరిషత్ సమావేశంలో ప్రశ్నిస్తే హామీలు ఇస్తున్నారే గాని, ఆచరణ మాత్రం జరగటం లేదని ఆరోపించారు. పైపులైన్లకు చివరి భాగంలో డమ్మీలు వేయక పోవడం వల్ల తాగు నీరు వృధాగా పోతుందని తెలిపారు. ఈ విషయమై ఆర్.డబ్ల్యు.ఎస్. ఏఈ ఫణి వర్మ ని వివరణ కోరగా కాంట్రాక్టర్ల మధ్య సమన్వయం లోపం కారణంగానే గ్రామంలో కొన్ని ప్రాంతాలలో తాగు నీటి సమస్య ఏర్పడిందన్నారు. కాంట్రాక్టర్ల ఇద్దరితో మాట్లాడి, వాల్ ఏర్పాటు చేసి, తాగునీటి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

## ఎరువుల్లో కల్తీలను అరికట్టండి

### ఏపీ రైతు కూలీ సంఘం డిమాండ్

**విశాలాంధ్ర ,చోడవరం :** చోడవరంలో కల్తీ ఎరువుల తయారీ అధిక ధరలకు అమ్మకాలను అరికట్టాలని ఏపీ రైతు కూలీ సం ఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్‌రావు డిమాండ్ చేశారు. చోడవరంలో శుక్ర వారం జరిపిన రైతు కూలీ సంఘం సమా వేశంలో మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఖరీఫ్ సీజన్లో రైతాంగానికి కావాల్సిన యూరియా, డిఎపి, పొటాష్ మొదలైన ఎరువులు సరఫరా చేయడంలో తీవ్రంగా విఫలమవుతున్నది అన్నారు. వరి పంటకు రైతులు అధికంగా వినియోగిస్తున్న యూరియాను స్థానిక గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు సహకార కోఆపరేటివ్ సొసైటీలోనూ తగినంతగా అందుబాటులో ఉంచవల సిందిగా విజ్ఞప్తి చేశారు. రైతాంగం తీవ్ర ఇబ్బందుల నువ్వు దృష్టిలో ఉంచుకుని డీలర్లు ఎరువుల్లో కల్తీలకు పాల్పడుతూ రైతాంగాన్ని, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ వ్యాపారులు, డీలర్లు నల్ల బజారులో రూ. 267లకు అమ్మాల్సిన యూరియాను, 350 నుండి రూ.500 లకు పైగా అమ్ముతూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. డి.ఏ.పి., సూపర్ ఫాస్పేట్ కాంప్లెక్స్ ఎరువుల్లో కల్తీలకు పాల్ప డుతూ అన్నదాతలను నిలువునా మోసం చేస్తు న్నారని తెలియజేశారు. ఈనెల 21న చోడవరం శ్రీలక్ష్మి ఫెర్టిలైజర్స్ దుకాణంలో డిఎపి ఎరువుల్లో కల్తీలను విజిలె న్స్ అధికారులు దాడుల్లో బయట పడింది అని తెలిపారు. దొరికి నవాడు దొంగ, దొరకనివాడు దొర అన్న చందంగా చోడవరంలోని విత్త నాలు ఎరువులు పురుగు మం దుల్లో కల్తీ వ్యాపారాలు, కొనసాగుతున్నా యిని, వీటి పై సమగ్ర దర్యాప్తు జరి పి, చర్యలు తీసుకో వాలని డిమాం డ్ చేశారు. వీరిపై వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం ఎరువులు ని యంత్రణ చట్టం-1985 ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, ఎక్కడా కూడా పూర్తిస్థాయిలో చర్య లు తీసుకోవట్లేదని, అందుకే ప్రతి ఏడాది కల్తీలు, అధిక ధరలుతో, రైతులకు నష్టాలు కొనసాగుతూనే ఉన్నాయిని తెలిపారు. సుగర్ ఫ్యాక్టరీలు మూతపడి, చెరుకు సాగు విస్తీర్ణం తగ్గడంతో, రైతాంగం వరి పంటను సాగు చేస్తున్నారని తెలి పారు.ఈ సమావేశంలో నవ యువ సమాఖ్య రాష్ట్ర నాయకులు నం దారపు భాస్కరరావు, రైతు కూలీ సంఘం నాయకులు, సభ్యులు, ఐతిరెడ్డి అప్పల నాయుడు,రాము,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ ఆవరణలో ఎగ్ కార్ట్ ప్రారంభం

**విశాలాంధ్ర - వి. మాడుగుల** ప్రభుత్వం ఉచితంగా అందించిన ఎగ్ కార్ట్‌ని మాడుగుల బస్టాండ్ ఆవరణలో శుక్రవారం ప్రారంభించారు. మండలంలో వెనకబడిన కుటుంబాలకు ఆసరా కల్పించేలా ప్రభుత్వం పేదవారికి చేయూత అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీంట్లో భాగంగా మండలంలో బాగా వెనకబడి ఉన్న పేదలను గుర్తించి వారి జీవనోపాధికి దారి చూపించారు. వెనకబడిన పేదలను గుర్తించి ప్రభుత్వం వెలుగు సంస్థ ద్వారా 50వేల రూపాయలు విలువచేసే ఎగ్ కార్ట్‌ని ఉచితంగా అందించింది. మాడుగుల కేంద్రంలో నూడిల్స్ వ్యాపారంపై ఆధారపడి తల్లి, ఇద్దరు కొడుకులు, కోడలు చిన్న బండి ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేస్తూ, కుటుంబాన్ని జీవనాధారమైన గ్రామానికి చెందిన బంగరాల పద్మని ఎంపిక చేసి ప్రభుత్వం అందించిన ఎగ్ కార్ట్‌ని ఉచితంగా అందిం చారు. దీంతో పాటు కస్పా జగన్నాధపురం గ్రామానికి చెందిన ఆదారి లక్ష్మికి కూడా ఇలాంటిది మంజూరు అయ్యిందని, అది త్వరలో ఆమెకు అందిస్తామని వెలు గు అధికా రులు తెలిపారు. తనను గుర్తించి జీవనో పాధికి దారి చూపించిన ప్రభుత్వానికి పద్మ తన కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది

### అధికారుల పర్యవేక్షణ లోపమా?..సిబ్బంది నిర్లక్ష్యమా?
### వీఆర్వో రాక కోసం ఎదురుచూస్తున్న వృద్ధురాలు

**విశాలాంధ్ర-మునగపాక** : గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మరింత సేవలను చేరువ చేసేందుకు గత ప్రభుత్వ ఏర్పాటు చేసిన గ్రామ వార్డు సచివాలయాల్లో సిబ్బంది విధులకు సమయపాలన పాటించకుండా ఇష్టాను రీతిలో వ్యవహరించడం వల్ల పనుల కోసం వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అందులో మండల కేంద్రం మునగపాక సచివాలయ 1, 2 సిబ్బంది ఏ రోజు సక్రమంగా సమయపాలన పాటించకుండా విధులకు హాజరవుతున్నారు. వివిధ పనుల కోసం సచివాలయాలకు వచ్చే వృద్ధులు,వికలాంగులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.శుక్రవారం ఉదయం వీఆర్వోను కలిసేందుకు వచ్చిన వృద్ధురాలు గంటల తరబడి వీఆర్వోకోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పాడింది. ఇటు వంటి సంఘటనలు ఎన్నో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎందుకో పెడచెవిని పెడుతు న్నారని ప్రజలు వాపోతున్నారు. పనులు కోసం వచ్చే ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సచివాలయం సిబ్బంది సకాలంలోకి విధులకు హాజరయ్యేలా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## రింగ్ రోడ్డు బాధిత గ్రామాలను పర్యటించిన ప్రజా సంఘాల నాయకులు

**విశాలాంధ్ర , అచ్యుతాపురం :** ప్రభుత్వ భూములు (బంజరు ) ఉండ`గా జిరాయితి భూముల్లో అడ్డంగా రోడ్డు వేయడం వల్ల రైతులు జీవనో పాధి కోల్పోతారని రోడ్డు ప్లానింగ్ మార్చాలని ప్రజా సంఘాల నాయకులు , బాధిత రైతులు డిమాండ్ చేశారు . శుక్రవా రం ప్రజా సంఘాల నాయకులు రింగ్ రోడ్డు బాధిత గ్రామాలలో పర్యటించారు . ఈ సందర్భంగా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అప్పారావు మాట్లాడుతూ అప్పన్నాపాలెం జంక్షన్ నుంచి చోడపల్లి మీదగా అనకాపల్లి వెళ్లే మెయిన్ రోడ్డుకి రింగ్ రోడ్డు కోసం భూములు , ఇల్లు కోల్పోతున్న రైతుల జిరాయితీ పంట పొలాల్లో నుంచి రోడ్డు వేయడం వల్ల రైతులందరు నష్టపోతారన్నారు . చోడపల్లి ఊరు మీదగా రావడం వల్ల ఇల్లు , ఇల్లు స్థలాలు కోల్పోవడం వలన తమ కుటుంబాల జీవితాలు రోడ్డపాలవుతాయని , న్యాయం చెయ్యాలని రైతులు ప్రజా సంఘాల నాయకులు వద్ద వాపో యారు . టిడిఆర్ బాండ్లు వద్దు నగదు రూపంలో నష్టపరి హా రం ఇవ్వాలని , ఇల్లులు , స్థలాలు కోల్పోయిన ఇల్లు కట్టించి ఇవ్వా లని, భూములు కోల్పోయిన వారికి భూములు ఇవ్వాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఆర్ రాము , కె సోమునాయుడు , డి గోవిందు , ఆర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు .

## విజిలెన్స్ దాడుల్లో సీజ్ చేసిన ఎరువులను పోలీసులకు అప్పగించిన వ్యవసాయాధికారులు

**విశాలాంధ్ర -చోడవరం :** స్తానిక పెద వెలమ వీధిలో గల శ్రీ లక్ష్మీదేవి ఫెర్టిలైజర్స్ పై విజిలెన్స్ అధికారులు దాడి చేసి, సీజ్ చేసిన నకిలీ ఎరువులు, గోనె సంచులను చోడవరం పోలీసులకు అప్పగించినట్లు మండల వ్యవసాయాధికారి ఈ. పావని శుక్రవారం విలేకరులకు తెలియజేశారు. అధికారులు సీజ్ చేసిన వాటిలో బస్తాలు డిఎపి, 510 నాసిరక స్పీక్ ప్రామ్ ఖాళీ గోనెసంచులు, 50 వాడిన సాయిల్ కండి షనర్ ఖాళీ సంచులు, 43వాడిన ఎన్.పి.కె 20-20-0-13 ఖాళీ సంచులు, 141 నకిలీ ప్రింట్ చేయబడిన కాళీ డి ఏ పి గోనె సంచులు, 43 కొత్తగా ప్రింట్ చేయబడిన 28-28-0 డీఏపీ గోనె సంచులు ఒక స్టిచింగ్ మిషన్‌ను సీజ్ చేసిన వాటిలో ఉన్నాయ న్నారు. ఖరీఫ్ సీజన్లో రైతాంగానికి అవసరమైన డిఏపి కు బదులు స్పీక్ ప్రాం నాసిరకం ఎరువులను ఒరిజినల్ డి ఏ పి సంచుల్లో నింపి అధిక ధరలకు అమ్ముతూ రైతాంగాన్ని మోసం చేస్తున్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారన్నారు. స్టాక్ రిజిస్టర్లు, అనుమతులు లేని అదనపు గోదాముల పై అధికారులు సోదాలు జరిపారని, మధ్యవర్తుల సమక్షంలో శ్రీలక్ష్మీదేవి ఫెర్టిలైజర్స్ యాజ మాన్యంపై చర్యలు చేపట్టేందుకు చోడవరం పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేశామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయాధికారితో బాటు ఏఈఓ బి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

### మాజీ ఎమ్మెల్యే గండు బాబ్జి

**విశాలాంధ్ర- సబ్బవరం:** రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఏపీ ఆయిల్ ఫెడ్ చైర్మన్, విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు గండి బాబ్జి అన్నారు.మండలంలోని మొగలిపురం, మల్లునాయుడుపాలెం గ్రామాలలోని శుక్రవారం రైతులకు సబ్సిడీపై యూరియా, డిఏపి పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్సిడీపై ప్రభుత్వం అందించే ఎరువులను తగిన మోతాదులో సరైన సమయంలో వేసి పంట దిగుబడిని పెంచుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్బవరం కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గండి దేముడు బాబు ,ఎంపీటీసీ తమరాన సన్యాసమ్మ , అంగటి నానాజీ, బైలపూడి రాంబాబు, గండి సత్యం,మేడపాటి రాము, సిరవరపు రాంబాబు, రాళ్లపల్లి బండియ్య, వెన్నెల శంకర్, బైలపూడి పోతునాయుడు, దొడ్డి రాంబాబు,అగ్రికల్చర్ అసిస్టెంట్ సత్యరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిపాక పశు వైద్యశాల అకస్మిక తనిఖీ

**విశాలాంధ్ర -సబ్బవరం:** మండలంలోని ఆరిపాక పశు వైద్యశాలను, బంగారమ్మ పాలెం రైతు సేవా కేంద్రాన్ని సబ్బవరం ఏరియా పశు వైద్యశాల ఇంచార్జ్ సహాయ సంచాలకులు డా. వి. చిట్టినాయుడు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.పశు వైద్యశాల పరిధిలోని అన్ని గ్రామాలలో జరుగుతున్న క్రెడిట్ నీడ్ అసెస్మెంట్ సర్వే మరియు పాడి రైతులకు అందుతున్న లింగ నిర్ధారిత వీర్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డా. స్వర్ణ లత, పశు సంవర్ధక సహాయకులు అరుణ పాల్గొన్నారు.

## కోనవానిపాలెంలో స్వచ్ఛంద అవయవ దాన కార్యక్రమం

**విశాలాంధ్ర -యస్ .రాయవరం** : మండ లంలో తిమ్మాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని కోనవానిపాలెం గ్రామంలో స్వచ్ఛంద అవయవ దాన కార్యక్రమం నిర్వహించారు. . మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా కుసుమ కావ్య ఫౌండేషన్ మరియు మెగా అభిమానుల ఆధ్వర్యంలో అవయదానం కార్యక్రమం ఏర్పాటు చేయగా సుమారు వందమంది స్వచ్ఛందంగా అవయదానం కోసం పేర్లు నమోదు చేయించుకున్నారు. ఈ కార్యక్ర మంలో గురు న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ గురు ప్రసాద్, కుసుమ కావ్య ఫౌండేషన్ ఫౌండర్ సేనాపతి బాబు రావు, కోన అప్పలరాజు, మామిడి నాగరాజు, ధారబోయిన సత్యనా రాయణ ,కోన దుర్గాప్రసాద్, రాముురాజు ,సమ్మెంగి శ్రీనివాసు ,గుర్రం ధన,దమ్ము రాజు తదితరులు పాల్గొన్నారు .

## ముఠా జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర , అచ్యుతాపురం : ముఠా కార్మికుల జిల్లా మహాసభలు మొట్ట మొదటిసారి ఈనెల 26 వ తేదీన అచ్యు తాపురంలో జరుగుతున్న మహాస భల్లో జిల్లాలో ముఠా కార్మి క నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని ముఠా సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్ రాము అన్నారు . శుక్రవారం ముఠా కార్మికులతో సమావేశాలు నిర్వహించారు . ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఠా కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్య చరణ రూపొం దిస్తారని ముటా కార్మికులకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకార అందరం లేదని ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేసి ఈఎస్ఐ, పీఎఫ్ , పింఛన్ సౌకర్యం కల్పించి ముఠా కార్మికులను ఆదుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో లాల నరసింగరావు , రాజాన సత్తిబాబు, వాసు, తాతారావు, శంకర్రావు , గణేషు పాల్గొన్నారు .

## దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

**విశాలాంధ్ర, యలమంచిలి,** : శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ఆఖరి శుక్రవారం కావడంతో యలమంచిలి మండలంలోని పద్మనాభరాజుపేట గ్రామంలో ఉన్న దుర్గాదేవి ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి స్థానిక భక్తులతో పాటు చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వెళ్లి దుర్గాదేవికి పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.

## హెటిరో ఆధ్వర్యంలో ఆర్వో ప్లాంట్

విశాలాంధ్ర నక్కపల్లి మండలంలో శుక్రవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద హెటిరో పరిశ్రమల చైర్మన్ బండి పార్థసారధి రెడ్డి ఆదేశాల మేరకు 50వేల రూపాయలు విలువ చేసే 20 ఎల్‌పిహెచ్ ఆరోప్లాంటును ఏర్పాటు చేశారు. ఈ ఆర్వో ప్లాంట్‌ను తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయానికి వచ్చే వా రికి సురక్షిత నీటిని అందించడం జరు గుతుందని ఆర్వో ప్లాంటును వితరణ చేసినందుకు హెటిరో ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వి నారాయ ణ రావు ఆర్ వి రవికుమార్. హెటిరో ప్రతినిధు లు సిహెచ్ శ్రీనివాసరావు వి ప్రసాద్ పాల్గొన్నారు

## ఘనంగా వాసవి రికాన్

విశాలాంధ్ర చీడికాడ సేవలో ముందుకు దూసుకుపోయే వాడే భవిష్య త్తులో నాయకుడు అవుతాడని ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ డైరెక్టర్ గోకవ రపు వి ఎస్ సుభాష్ అన్నారు చీడికాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాకప ల్లి శిరిడి సాయి ఆలయ మండపంలో అనకాపల్లి జిల్లా రీజన్ ఫోర్ విస్తృత స్థాయి సమావేశం రీజియన్ చైర్మన్ పుట్ట నానాజీ ఆధ్వర్యంలో నిర్వహిం చారు ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ డైరెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సేవాగుణం వున్నవారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఏదుగుతారన్నారు కార్పొరేట్ స్థాయిలో వ్యాపార వ్యవహారాలు పెంచుకుం టూ ఆ స్థాయిలో నాయక త్వం అందిపుచ్చుకోవాలని ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో పాల్గొని పిలుపునిచ్చారు ఎవరో చెబితేనే నాయకుడు కాకూడదని నాయకత్వం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు అంతర్జాతీయ స్థాయిలో అధ్యక్షులు రామకృష్ణ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు జరుగు తున్నాయని వాటిలో ప్రతి ఒక్కరు పాలు పంచుకోవాలని అన్నారు ఈ సందర్భంగా క్లబ్ నిర్వహి స్తున్న వివిధ సేవా కార్యక్రమాలు వివరించారు ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ నానాజీ దంపతులను క్లబ్ సభ్యులు జడ్పీలు ఆర్సిలు ఐపిసిలు ఇంటర్నేషనల్ డైరెక్టర్లు జిల్లా గవర్నర్ ఘనంగా సత్కరించి అభినందించారు అలాగే రీజన్ పరిధిలోగల ప్రతి క్లబ్ వారు బ్యానర్ ప్రజెంటేషన్ చేశారు ముందుగా ముఖ్య అతిథి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు వాసవి గాయత్రి కోటి జప యజ్ఞ కార్యక్రమంలో 108 సార్లు సామూహిక మంత్రం పఠించారు ఆర్ సి దంపతులను సత్కరించారు క్లబ్ సభ్యులు కోసం వివిధ లక్కీడిప్ కార్యక్రమాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ కే పూర్ణిమ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు శ్రీనాథ్ శ్రీను ఇంటర్నేషనల్ ప్రతినిధులు వరహాల రావు నర్సింగరావు కే శేషగిరిరావు ఎస్ శ్రీనివాసరావు జిల్లాల గల రీజియన్ చైర్మెన్లు జోన్ చైర్మన్లు శ్రీనాథ అప్పారావు పుట్టా మాధవి జిల్లా అధికారులు పుట్ట మోహన్ రావు అనపగడ్డి హరి నాచు గున్నయ్య శెట్టి శ్రీనాథ్ కన్నయ్య శెట్టి స్థానిక క్లబ్ పిఎస్టీలు బి నాగేశ్వరరావు కే ప్రసాద్ పుట్టా ఈశ్వరరావు వివిధ క్లబ్లు ప్రతినిధులు పాల్గొన్నారు

## సీఎం సహాయ నిధి అందజేత

**విశాలాంధ్ర, నర్సీపట్నం :** నర్సీపట్నం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కుల ను లబ్ధిదారులకు అందజేశారు. ఒకే రోజు నియోజకవర్గం లోని 4 మండలాలకు చెందిన 18 చెక్కులు, మొత్తం రూ.12 లక్షల రూపాయలు చెక్కుల రూపంలో అందజేశారు. ఇందులో గొలుగొండ మండలానికి 3, నాతవరం మండలానికి 5, మాకవరపాలెం 4, నర్సీపట్నం మండలం, మరియు మున్సిపాలిటీకి 6 చెక్కులు అందజే శారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ'ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలవడమే కూటమి ప్రభు త్వ లక్ష్యం. ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలుస్తోంది. సంవత్సర కాలంలో నర్సీపట్నం నియోజకవర్గంలో 59 మందికి పైగా లబ్ధిదారులకు సుమారు 46 లక్షల రూపాయల సహాయం అందేలా చర్యలు తీసుకున్నాం అని అన్నారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఇది ఎంతో ఉపయుక్తంగా మారింది. . ఈ ఆర్థిక సహా యం మా కుటుంబానికి గొప్ప బలంగా మారింది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయ కులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియాలో స్కేటింగ్ పోటీలకు చైత్ర దీపిక

**విశాలాంధ్ర, నర్సీపట్నం :** నర్సీపట్నానికి చెందిన రోలర్ స్కేటర్ పి. చైత్ర దీపిక ఆస్ట్రేలియా లో జరగనున్న వరల్డ్ స్కేట్ పసిఫిక్ కప్ - 2025లో భారత్ తరపున పోటీపడబోతున్నారు. ఈ పోటీలు ఆగస్టు 28 నుంచి 31 వరకు క్వీన్స్‌ల్యాండ్‌లోని మౌంట్ వారెన్‌లో నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఇటీవల హైద రా బాద్‌లో ఆస్ట్రేలియన్ హై కమిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సమావేశం వివరాలను ఆస్ట్రేలియన్ కాన్సులేట్, బెంగళూరు తమ సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది.ఈ సందర్భంగా ఆస్ట్రేలియా హై కమిషనర్ విక్ సింగ్, సంగీత కృష్ణమూర్తి (సీనియర్ డైరెక్టర్), రామకృష్ణ దస్రాల (డైరెక్టర్, ఆస్ట్రేలియన్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమిషన్) భారత స్కేటర్లను కలుసుకొని ప్రోత్సహించారు. ఈ సమావేశంలో చైత్ర దీపికతో పాటు అర్జున అవార్డు గ్రహీత అనూప్ కుమార్ యామా, వఝాని హృతిక్ పాల్గొన్నారు. అనూప్ కుమార్ యామా 1999లో బ్రిస్బేన్ గోల్డ్ కోస్ట్‌లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్ ద్వారా ఆస్ట్రేలియాలో తన తొలి అంత ర్జాతీయ పోటీకి హాజరైన అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు.

## శ్రీవిజ్ఞాన్ హైస్కూల్ సిబ్బందికి ట్యాబ్‌లు పంపిణీ

**విశాలాంధ్ర - వి. మాడుగుల** మాడుగుల తమ విద్యాసంస్థలు శ్రీవిజ్ఞాన్ హైస్కూల్‌ను పైలా ప్రసాదరావు సందర్శించారు. అనంతరం ఉపాధ్యాయ సిబ్బం దికి ట్యాబ్‌లను పంపిణీ చేశారు. విద్యార్థుల వేగవంతమైన అభ్యాసం కోసం డిజిటల్ లెర్నింగ్ పద్ధతులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ట్యాబ్లెట్ల సాయంతో పాఠ్యాంశాలను మరింత సులభంగా, ఆసక్తికరంగా బోధించవచ్చని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. పాఠశాలలో బోధనను మరింత ఆధునికంగా మార్చడానికి డిజిటల్ క్లాసులు, నర్సరీ స్థాయి నుంచే స్మార్ట్ క్లాసుల సదుపాయం, ప్రొజెక్టర్లు, ఇంటరాక్టివ్ బోర్డులు, హై-స్పీడ్ ఇంటర్నెట్ వంటి పరికరాలను అందజేస్తున్నట్లు పైల ప్రసాదరావు తెలిపారు. . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పైల కొండల్‌రావు, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**విశాలాంధ్ర, యలమంచిలి:** 33/11 కెవి యలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి రాంబిల్లి రూరల్ ఫీడర్ లో లైన్ నిర్వహణ పనులు (ఆర్.డి.ఎస్.ఎస్) నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు యలమంచిలి పట్టణం వ్యవసాయ కనెక్షన్లు, కొత్త ఎర్రవరం వ్యవసాయ కనెక్షన్లు, సోమలింగపాలెం, కట్టుపాలెం, రామరాయుడుపాలెం, కొత్తపాలెం వ్యవసాయ కనెక్షన్ లకు, అలాగే 33/11 కెవి యలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో ఎంహెచ్ క్యూ 5 యలమంచిలి ఫీడర్ లో లైన్ నిర్వహణ పనులు (ఆర్.డి.ఎస్.ఎస్) నిమిత్తం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయం త్రం 5 గంటల వరకు గాంధీనగర్, ద్వారకా నగర్, ఫైర్ ఆఫీస్ కాల నీ, నెహ్రూ నగర్‌లకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగు తుం దని విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలి పారు.

**కె. కోటపాడులో ....**

: విద్యుత్ లైన్ లు మరమ్మతుల కారణంగా శనివారం కలిగట్ల 11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో కొన్ని గ్రామాల్లో విద్యుత్ నిలుపు చేస్తున్నట్లు స్థానిక విద్యుత్ ఏయి చంద్రశేఖర్ తెలిపారు. ఈ మండలం రొంగలి నాయుడుపాలెం , పైడం పేట , పాచిల వానిపాలెం , మురుగు పాలెం , బంటు వారి కల్లాలు తదితర గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర- సబ్బవరం:** మండల కేంద్రంలోని స్థానిక మారుతి జంక్షన్ వద్ద డాక్టర్ పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు పుష్కరించుకొని జనసైనికులు ఆధ్వర్యంలో చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరుడు పంచకర్ల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని జనసేన నాయకులు సమకూర్చిన కేక్ ను కట్ చేసి కొణిదల చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే చిన్నగొల్లలపాలెంలో వెలిసిన ముత్య మాంబ అమ్మవారి ఆలయ ఆవరణంలో పంచకర్ల వెంకటేశ్వరరావు మొక్కలు నాటారు .ఈ కార్యక్రమం లో ఎన్డీఏ కూటమి నాయకులు బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకటరమణ, సాలాపు వెంకటేశ్వరరావు, కర్రి కనకరాజు, బైలపూడి దేముడు బాబు, రోమాల చంద్రశేఖర్, బంతికోళ్ల పద్మ, సింగపల్లి శ్రీనివాసరావు, బోకం స్వామినాయుడు, కిల్లి వెంకట సత్యనారాయణ, ఎం రాము, టీ సత్యనారాయణ, టి. శేఖర్,జె. ప్రసాద్, పల్లి మంగరాజు, కార్యకర్తలు వీర మహిళలు మెగా అభిమానులు పాల్గొన్నారు.

## పద్యపఠనంలో రాణిస్తున్న చిన్నారులు

విశాలాంధ్ర నక్కపల్లి : అనంత ఛందము,అనర్ఘ శతక పద్యపఠనం వ్యవస్థాపకులు పద్యగురుసార్వభౌమ,ఛందో సామ్రాట్ తోపెళ్ళ బాల సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో గత కొంతకాలంగా నిరాటంకంగా జూమ్ అంతర్జాల మాధ్యమం ద్వారా నిర్వహిస్తున్న బాలల పద్య పఠనం పోటీలలో మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభను కనబరుస్తున్నట్లు ఆ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఎస్.వి.ఎస్.ఆచార్యులు తెలియజేశారు. జూలైనెలలో జూమ్ అంతర్జాల మాధ్యమం ద్వారా నిర్వహించిన పోటీలలో వివిధ స్థానాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు శుక్రవారం పాఠశాల ప్రార్థనా సమయంలో ప్రశంసాపత్రములను హెచ్.ఎమ్.ఎస్.జయశ్రీ ఆధ్వర్యంలో చిన్నారులకు అందించారు.ఈ సందర్భంగా హెచ్.ఎమ్. ఎస్.జయశ్రీ మాట్లాడుతూ మాతృభాషపై మమకారం, పట్టు సాధించడానికి ఇటువంటి పోటీలు దోహదపడతాయన్నారు.అనంతఛందం అనే సంస్థ శతక పద్యపఠనంపై పూర్తిస్థాయిలో వారిలో ఆసక్తి కల్పిస్తూ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు.విద్యార్థులకు చిన్న వయస్సులోనే పద్యపఠనంపై ఆసక్తిని పెంపొందించేలా తెలుగు భాషపై ఆసక్తి కలిగేలా తెలుగు ఉపాధ్యాయుడు ఎస్.వి.ఎస్ .ఆచార్యుల చేస్తున్న కృషికి అటు తల్లిదండ్రులనుండి ,విద్యార్థులనుండి సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. తెలుగు ఉపాధ్యాయుడు ఎస్.వి.ఎస్.ఆచార్యులు మాట్లాడుతూ ప్రతీరోజు గంటసమయాన్ని పద్యపఠనంపై రాగ,భావయుక్తంగా శిక్షణను ఇస్తున్నామన్నారు.అటు తల్లిదండ్రు లనుండి, ఇటు విద్యార్థులనుండి విశేషస్పందన. లభిస్తుందన్నారు. ధారణాశక్తి పెరగాలంటే పద్యపఠనం దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,ఎస్.వి. ఎస్. ఆచార్యులు,ఎస్.ఫాల్గుణరావు, ఎవిఎల్ ఎన్‌కుమారి, నాగేశ్వర రావు,పద్మావతి,రమేష్ బాబు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

## 25న జరిగే నిరసన కార్యక్రమానికి పోస్టర్ విడుదల చేసిన ఉపాధ్యాయ సంఘాలు

**విశాలాంధ్ర, నర్సీపట్నం:** సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా మిగిలిన న్యాయమైన సమస్య పాత పెన్షన్ వర్తింపునకు సంబంధించి, డి ఎస్సి 2003 బ్యాచ్ ఉపాధ్యాయులు డిఎస్సీ 2003 రాష్ట్ర ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 25 న విజయవాడలో అలంకార్ కూడలికి దగ్గరలో ధర్నా చౌక్ వద్ద మొదటిసారిగా ప్రత్యక్ష నిరసన కార్యక్రమం "మహా ధర్నా" చేయుటకు సిద్ధం అవుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం నర్సీపట్నంలో స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియం వద్ద నర్సీపట్నం డివిజన్ పరిధిలో గల 7 మండలాల డిఎస్సి 2003 ఉపాధ్యాయులు సమావేశమయ్యి...రాష్ట్ర స్థాయి నిరసన కార్యక్రమం "మహా ధర్నా"కి సంబంధించిన పోస్టర్స్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి ఆర్ టీ యూ, ఏపీ టీ ఎఫ్, యూ టీ ఎఫ్ తదితర ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల డిఎస్సీ 2003 బ్యాచ్ ఉపాధ్యాయులు అనివార్యంగా సీపీఎస్ విధానంలోకి బలవంతంగా నెట్టబడ్డారు.డిఎస్సీ 2003 నోటిఫికేషన్ రూల్స్ లో లేని ఈ సీపీఎస్ విధానం నిర్బంధంగా వర్తింపజేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈమధ్య కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మెమో నెంబర్ .57 ప్రకారం ప్రభుత్వాల ఆలస్యం వల్ల నియామకాలు ఆలస్యం అయిన డిఎస్సి 2003 బ్యాచ్ లాంటి ఉద్యోగులకు ఒపి ఎస్ వర్తింపజేయవచ్చని కేంద్రం ఇచ్చిన ఈ ఆదేశం ప్రకారం చాలా రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్ లో ఉన్న వేలాది ప్రభుత్వ ఉద్యోగులను ఒపి ఎస్ విధానం లోకి తెచ్చారని చెప్పారు.అలాగే ఈ మధ్యనే తెలంగాణ హైకో ర్టు కూడా డిఎస్సి 2003 బ్యాచ్ వారికి పాత పెన్షన్ వర్తింపు చేయాలని ప్రభుత్వాన్ని నిర్దేశించింది...పై అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని 2003 బ్యాచ్ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేసారు...ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులను కలుపుకుని నిరసనలకు దిగుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పి అర్ టీ యూ నాయకులు రమణ,అప్పారావు, అప్పారావు, ఏపీ టీ ఎఫ్ నాయకులువడాల అప్పారావు,శర్మ, దొర, యూ టీ ఎఫ్ నాయకులు చిట్టయ్య, గాయత్రి అలాగే డి ఎస్ సి 2003 రాష్ట్ర ఫోరం నాయకులు రాము, మూర్తి, అశోక్,ప్ర భాకర్,హరికృష్ణ, .శ్రీరామమూర్తి, శ్రీను,సతీష్ మల్లునాయుడు, రాము,వరహాల బాబు పాల్గొన్నారు.

## లా విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలు

**నోయిడా ప్రో ఛాన్సెలర్, ప్రొఫెసర్ రణబీర్ సింగ్**

**విశాలాంధ్ర- సబ్బవరం:** విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలు చేరుకోగలరని నల్సార్ యూనివర్సిటీ, మరియు ఢిల్లీ నేషనల్ లా యూనివర్సిటీల యొక్క మాజీ ఉపాకులపతి మరియు ఐ ఐ ఎల్ ఎం యూనివర్సిటీ, నోయిడా ప్రో ఛాన్సెలర్, ప్రొఫెసర్ రణబీర్ సింగ్నోయిడా ప్రో ఛాన్సెలర్, ప్రొఫెసర్ రణబీర్ సింగ్ అన్నారు. దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం లోని ఎల్ ఎల్ ఎం, ఎల్ ఎల్ బి, మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఉపకులపతి ప్రొఫెసర్ డి. సూర్యప్రకాశరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడితేనే ఉన్నత శిఖరాలు చేరుకోగలరన్నారు అదేవిధంగా న్యాయ విద్యను ఎంచుకున్న వాళ్ళు ఎంతో మెలకువతో తన చదువును కొనసాగించాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో వస్తున్న మార్పులు వాటికి అనుగుణంగా చట్టాల్లో వస్తున్న మార్పులను అవలోకనం చేసుకుంటూ తమ చదివిన కొనసాగించాలని తెలియజేశారు. గతంలో న్యాయవిద్యను వేరే అవకాశాలు లేక న్యాయ విద్యను ఎంచుకునే వారిని, కాని ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయవిద్యను ఇష్టంగా ఎంచుకొని మరి చేరుతున్నారని అందువల్ల భవిష్యత్తు మీద ఎంతో జాగ్రత్త గా ఉండాలని అన్నారు. ప్రస్తుత సుప్రీంకోర్టు లోను అలాగే హైకోర్టుల్లో తన విద్యార్థులు న్యాయాధిపతులుగా ఉన్నారని వారు ఎంతో కష్టపడి ఉన్నత స్థితికి చేరుకున్నారన్నారు.అలాగే ఇక్కడ విద్యార్థులు కూడా కష్టపడి అలాంటి ఉన్నత స్థితికి చేరాలన, మీరు ఉన్నత స్థాయికి చేరినప్పుడే మీరు చదువుకున్న విశ్వవిద్యాలయానికి పేరు వస్తుందని, విద్యార్థులే విద్యార్థులే విశ్వ విద్యాలయం యొక్క రాయబారలని అన్నారు. ఎంత ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడితే ఆ విశ్వవిద్యాలనికి అంత మంచి పేరు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతకు ముందు ప్రారంభ ఉపన్యాసం చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డి. సూర్య ప్రకాష్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయ విద్య, మరియు దాని లోని ఉపాధి అవకాశాల గురించి ప్రతి వారం అనేక మంది నిపుణుల ద్వారా ఉపన్యాసాలు ఏర్పాటు చేస్తున్నామని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమ ముందు ఉంచబడిన లక్ష్యంలో ముందుకు కొనసాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు అధ్యాపకేతుల సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వ సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షునిగా బుర్రి కుమార్ రాజు నియామకం

**విశాలాంధ్ర, చోడవరం :** విశ్వ సాహితీ కళా వేదిక ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షునిగా బుర్రి. కుమార్ రాజు నియమిస్తూ సంస్థ చైర్మన్ కొల్లి రమా వతి నియామక పత్రం అందజేశారు. ఈయన వృత్తి రీత్యా ఉమ్మడి విశాఖ జిల్లా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి, ప్రవృత్తి రచనలు చేయడం, సాహితీవేత్త, కవి, మంచి సాహిత్యం, కళలు, అందరికీ అందిం చాలనే ఉద్దేశంతో ఆవిర్భమైన విశ్వ సాహితీ కళా వేదిక ఆశయం, ... సాహిత్యా భిలాష నిరంతర సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్ర మాలు చేయాలనే తలంపుతో ప్రారంభించిన సంస్థ అభి వృద్ధికి విశేష కృషి చేయా లని ఆమె కోరారు. జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేసిన అధ్యక్షురాలు కొ ల్లి రమావతికి, గౌరవ అధ్యక్షులు రంగి శెట్టి. రమేష్ కి,కన్వీనర్ ఈ వేమన కు కృతజ్ఞతలు తెలిపారు. సాహితి సంస్థ ఆశయ సాధన లో తనవంతు కృషి చేస్తానని బుర్రి.కుమార్ రాజు తెలిపారు. ప్రస్తుతం నూతన అధ్యక్షులు కుమార్ రాజు భార్య స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ అధ్యాపకురాలు గా పని చేస్తుననట్లు తెలిపారు.

## ఎన్టీఆర్ కాలనీలో మౌలిక వసతులు

విశాలాంధ్ర- సబ్బవరం :మండలంలోని పైడివాడ అగ్రహారం గ్రామ శివారు ఎన్టీఆర్ కాలనీలో సుదీర్ఘకాలం నుండి త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలను దృష్టిలో పెట్టుకొని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆదేశాలతో వాటర్ ట్యాంక్, రెండు బోర్లు, ఒక హ్యాండ్ బోర్ వెల్, సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. దీంతో ఎంపిటిసి శీరం అప్పలరాజు, మాజీ ఎంపీటీసీ అక్కిరెడ్డి రామలక్ష్మి దుర్గి నాయుడు, ఆ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేసి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఖాతాదారులు జీవిత, ప్రమాద బీమా పథకాలు వినియోగించుకోవాలి

**సెంట్రల్ బ్యాంక్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ.**

**విశాలాంధ్ర -సబ్బవరం:** సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులు జీవిత మరియు ప్రమాద భీమా పథకాలను కుటుంబ భవిష్యత్తు భద్రత కోసం వినియోగించుకోవాలని సెంట్రల్ బ్యాంకు రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ సూచించారు. మండలంలోని గొట్టివాడలో జరిగిన గ్రామ ప్రజలకు ఆర్థిక సాక్షరత సామాజిక భద్రత పథకాలపై అవగాహన శిబిరంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన కింద సంవత్సరానికి కేవలం ?20 చెల్లిస్తే, ప్రమాదంలో మరణానికి ?2 లక్షల వరకు బీమా లభిస్తుందని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి జనయోజన పథకం కింద ఖాతాదారులు ఏడాదికి ?436 చెల్లించగా, సహజ మరణానికీ ?2 లక్షల బీమా వర్తిస్తుందని వివరించారు.ఈ సందర్భంగా స్థానిక ఎస్సై టీ.దివ్య మాట్లాడుతూ డిజిటల్ ఫ్రాడ్‌లపై ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు, లింకులు ఎట్టి పరిస్థితుల్లోనూ షేర్ చేయరాదని హెచ్చరించారు. విశాఖ రీజినల్ మేనేజర్ ఏ.బి. రమణమూర్తి మాట్లాడుతూ మోసపూరిత ఆన్‌లైన్ లావాదేవీలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్కు ఫిర్యాదు చేయాలని సూచించారు.బ్యాంక్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ సెంట్రల్ బ్యాంక్ ఖాతాదారులందరికీ ఉచితంగా అకౌంట్లు ప్రారంభిస్తున్నామని,ప్రధానమంత్రి సురక్ష భీమా కింద ఖాతాదారులకు 20రూపాయలు తామే చెల్లిస్తామని, దీనిని తప్పక వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ ఏవి రమణమూర్తి, లీడ్ డిస్టిక్ మేనేజర్ సత్యనారాయణ, రీజనల్ ఆఫీసు చీఫ్ మేనేజర్ చందన్ కుమార్,ఖాతాదారులు, విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, బ్యాంక్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మట్టి వినాయకుని పూజించండి పర్యావరణాన్ని కాపాడండి

**విశాలాంధ్ర, వి. మాడుగుల** భారత నిర్మాణ సేవా ట్రస్ట్ మాడుగుల వారి ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్నా రు. శుక్రవారం మొదటి వినాయక ప్రతిమను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారా యణమూర్తికి మాడుగుల పంచాయతీరాజ్ అతిథి గృహం వద్ద భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యులు అందించారు. మట్టి వినాయకుని పూజించడం వలన పర్యావరణానికి ఎన్నో ఉపయో గాలు ఉన్నాయని, గాలి నీరు వాయు కాలుష్యం జరగకుండా పర్యావ రణా న్ని కాపాడిన వారు అవుతారని ప్రజలందరూ మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని కాపాడడానికి ముందుకు వస్తారని శాస న సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి తెలియజేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న ట్రస్ట్ సభ్యులను అభినందించారు. సోమవారం ఉదయం 11గం టలకు మాడుగుల స్థానిక బస్టాండ్ వద్ద మట్టి గణపతి ప్రతిమలును ప్రజలకు ఉచితంగా అందిస్తామని ప్రజలు భక్తితో తీసుకొని మట్టి వినాయకుని పూజించాలని ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు

## నిర్వాసితులకు అన్యాయం చేస్తే ఊరుకోం : లోకనాథం

**విశాలాంధ్ర నక్కపల్లి :** చెన్నై కారిడార్ నిర్వాసితులకు 25 లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం డిమాండ్ చేశారు. ఈరోజు చందనాడ పంచాయతీ తుమ్మలపేట గ్రామంలో జరిగిన సమావేశంలో నిర్వాసితుల తరపున డిమాండ్ చేశారు. అభివృద్ధికి పరిశ్రమలకు భూములు, నివాసాలను త్యాగం చేస్తున్న నిర్వాసితులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని తెలిపారు. భూసేకరణ సందర్భంగా అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు ఏ హామీని అమలు చేయకుండా నిర్వాసితులను కార్యాలయాలు చుట్టూ తిప్పుతూ నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.వెంటనే రాష్ట్ర హోం మంత్రి, జిల్లా కలెక్టర్,నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి జోక్యం చేసుకొని,వెంటనే స్పందించి నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు పోరాడుతున్న నిర్వాసితులతో చర్చలు జరపకుండా, నిర్వశితులను మభ్యపెట్టి, చట్ట విరుద్ధంగా బ్యాంక్ అకౌంట్స్ వసూలు చేస్తున్నారని అన్నారు. ఇది చట్ట ఉల్లాంగన అవుతుంది అని అన్నారు. అధికారులు తమ వైఖరి ఎప్పటికైనా మార్చుకొని నిర్వాసితులకు న్యాయం చేయకపోతే చట్టాలు ఉల్లంగించుతున్న అధికారులపై న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం. రాజేష్, బి. రాము, వై. అప్పారావు, రమేష్, ప్రసాద్, నాయుడు,రావి అప్పారావు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం భూ గణపతి నవరాత్రి ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**విశాలాంధ్ర, చోడవరం :** రాష్ట్రంలోని స్వయం భూ దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహి మాన్వి తమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చో డవరం స్వయం భూ కార్యసిద్ధి గణపతి దేవస్థానంలో ఈ ఏడాది నిర్వహించనున్న గణపతి నవరా త్రుల ఉత్సవ పోస్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే, ఉత్సవ గౌరవ అధ్యక్షుడు కె.ఎస్.ఎన్.ఎస్. రాజు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మం లో ఆలయ ఈ.ఓ. ఎస్ వి వి సత్యనారాయణ మూర్తి, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు, గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, స్వయంభు శివాలయం చైర్మన్ గూనూరు సురేష్, ప్రధా న అర్చకులు కొడమంచలి వెంకట్రావు, కొడమం చలి షణ్ముఖ శాస్త్రి సంగీస విగ్నేష్, మహేష్, మాజీ ఎంపీపీ గూనూరు వెంకట సత్యనారా యణ మూర్తి, ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పసు మర్తి సాంభశివరావు, కమిటీ సభ్యులు, ఉపాధ్యా యుల శ్రీనివాసరావు, గురు భవాని ఆబోతుల శ్రీనివాసరావు, నేమాల నరసింగరావు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 23, ఆగస్టు 2025

## ఓటు నమోదు మార్పులు చేర్పులపై రాజకీయ నేతలతో సమావేశం

**విశాలాంధ్ర-పెనుకొండ:** సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఆర్డీవో ఆనంద్ కుమార్ అధ్యక్షతన పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయాల పార్టీల ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని. ఓటరు జాబితాలో మార్పులు, తొలగింపులు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ గురించి ప్రజాప్రతినిధులతో చర్చించారు. అలాగే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్స్‌ను నియమించుకోవాలని తెలిపారు. సమావేశానికి నియోజకవర్గంలోని ఏఈఆర్‌వోలు, ఎన్నికల సిబ్బంది రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

## ఉపాధి పనుల బిల్లులు చెల్లించాలి

**విశాలాంధ్ర-గుడిబండ :** ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలోని కూలీలకు బకాయి పడ్డ బిల్లులను తక్షణమే చెల్లించాలని లేనిపక్షంలో కూలీలందరూ కలిసి త్వరలోనే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని కూలీలు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేస్తున్న కూలీలకు గత రెండు నెలలుగా ఒక పైసా కూడా బిల్లులు చెల్లించక పోవడంతో తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే ప్రభుత్వం మండలం లో ఉపాధి కూలీలకు బకాయి పడ్డ రెండు నెలల బిల్లులు మంజూరు చేయాలన్నారు, కార్యక్రమంలో ఉపాధి కూలీలు మల్లికార్జున, శేఖర్, గుజ్జారప్ప, వీరేష్, హనుమేష్, పాండురంగప్ప, నరసింహప్ప, చంద్రప్ప, పార్వతమ్మ, లలితమ్మ, పొట్టమ్మ తెలిపారు.

## నేడు గూగూడులో చక్కెర వేలం

**విశాలాంధ్ర-నార్పల :** మండలంలోని గూగూడు కుళ్లాయి స్వామి ఆలయ ఆవరణలో శనివారం ఉదయం 9 గంటలకు 5 వేల కిలోల చక్కెరను వేలం వేస్తున్నట్లు ఈవో సాకేతపురం శోభ ఒక ప్రకటనలో తెలిపారు. రూ.20 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు.

## ఘనంగా శ్రీకృష్ణుని ప్రతిమ ఊరేగింపు

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** ప్రబోధానంద సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని ప్రతిమ ఊరేగింపు వేడుకలు కొత్త చెరువులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని జన్మదినం సందర్భంగా పుట్టపర్తి రోడ్డులో బాలికల హాస్టల్ వద్ద వారం రోజులపాటు అక్కడ పూజలు నిర్వహించారు. ఈరోజు గ్రామంలో వందలాదిమంది భక్తులతో పురవీధుల గుండా సాంస్కృతిక కార్యక్రమాలతో ఊరేగించారు. కార్యక్రమంలో ప్రబోధానంద సేవా సమితి కమిటీ వారు నాగేంద్ర, అక్కమ్మ, శాంతి, కల్పన, సాయినాథ్, లలిత, పద్మావతి, పెద్దక్క, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** నిబంధనలకు అధికమించి ఎరువులు క్రిమిసంహార మందులు అమ్మకాలు చేపడితే అలాంటి దుకాణాలపై కఠిన చర్యలు తప్పవని. పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ తెలిపారు. కొత్తచెరువులో శుక్రవారం మన గ్రోమోర్, ఈశ్వర్ ఏజెన్సీలో తనిఖీలు నిర్వహించి రైతులకు ఎన్ని బస్తాలు ఇస్తున్నారని ఆరా తీశారు. ఎరువులను అధిక బస్తాలు ఇవ్వకుండా ప్రతి రైతుకు తగిన మోతాదులో ఇవ్వాలని సూచించారు. ఏవో సతీష్ బాబు, ఆర్ఐ కిరణ్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సాగు చేసిన రైతులకు మాత్రమే యూరియా అందించాలి..

**విశాలాంధ్ర-బుక్కపట్నం :** పంట సాగు చేసిన రైతులకు మాత్రమే సబ్సిడీ యూరియాను సరఫరా చేయాలని ఇన్చార్జి తహసిల్దార్ నరసింహులు, వ్యవసాయ అధికారి సతీష్ బాబులు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయసహకార సంఘ సొసైటీని తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలను పరిశీలించారు. సాగు చేసిన రైతులకు మాత్రమే యూరియాను పంపిణీ చేయాలని, ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి ప్రవేట్ డీలర్లు, సొసైటీ డీలర్లు రైతులకు ఎరువులు పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లీరెడ్డి, కురవ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు..

**విశాలాంధ్ర-బుక్కపట్నం:** పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక తేరు కూడలిలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ సినీ చరిత్రలో మకుటం లేని మహారాజుగా వెలుగుతూ, స్వశక్తితో అంచలంచెలుగా ఎదిగి అభిమానులు ప్రత్యేకతను చాటుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమాన సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు

**విశాలాంధ్ర-గుడిబండ :** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఎం.జె ఎల్.పి జూనియర్ కళాశాలలో గతంలో చదివిన విద్యార్థులు తేజ, చంద్రశేఖర్ శ్రీనివాస్ గోపాలకృష్ణ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ప్రాముఖ్యత కల్పించి వారి శ్రమను గుర్తుంచుకొని అనేక విషయాలు నేర్చుకున్న విద్యార్థినీలు తల్లిదండ్రుల కష్టాలపై కథలు రూపంలో అనేకమైన విషయాలను ప్రేరణ ఉత్సాహాన్ని నింపడంతో పాటు సామాజిక సంస్కర్త గురించి విద్యార్థుల వికాసానికి క్రమశిక్షణ విధులు బాధ్యతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

**విశాలాంధ్ర-ధర్మవరం:** వినాయక పండుగను పట్టణములోని ప్రజలు శాంతియుతంగా నిర్వహించాలని, అదేవిధంగా విగ్రహాలను ఏర్పాటు చేసే వారు కూడా శాంతియుతంగా నిర్వహించుకోవాలని టూటౌన్ సిఐ రెడ్డప్ప తెలిపారు. శుక్రవారం టూటౌన్ పోలీస్ స్టేషన్లో వినాయక విగ్రహాలను నిర్వహించే నిర్వాహకులతో వారు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ వినాయక పండుగ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అదేవిధంగా వినాయక ఏర్పాటుకు వివిధ ప్రభుత్వ కార్యాలయాల ద్వారా తప్పనిసరిగా అనుమతి పొందాలని తెలిపారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది, వినాయక మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## సీపీఐ రాష్ట్ర మహాసభలకు కదలిన ఎర్రదండు

**విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం:** సిపిఐ రాష్ట్ర మహాసభలు శనివారం నుండి ఒంగోలు నగరంలో ప్రారంభమవుతున్న సందర్భంగా అనంతపురం జిల్లా నుండి వందలాది మంది రెడ్ షర్ట్స్ ఎర్రదండు సైన్యం శుక్రవారం బయలుదేరారు. జిల్లా వ్యాప్తంగా రాత్రికి సీపీఐ కార్యకర్తలు, అన్ని అనుబంధ సంఘాల సభ్యులు అనంతపురం చెరువు కట్ట వద్దకు చేరుకున్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి వందలాది మంది సిపిఐ కార్యకర్తల నినాదాల మధ్య ఎర్ర జెండా ఊపి బస్సుల ర్యాలీని ప్రారంభించారు., అనంతరం ఆయన మాట్లాడుతూ సీపీఐ రాష్ట్ర మహాసభలు శనివారం నుండి ప్రారంభమవుతున్న సందర్భంగా జిల్లా నలుమూలల నుండి ప్రతినిధులు,వందలాది మంది రెడ్ షర్ట్స్ వాలంటీర్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా తరలివెళ్ళడం జరుగుతుందని ఇదే ఉత్సాహంతో సీపీఐ చేపట్టే ప్రజా సమస్యలపై కూడా ఉత్సాహము కనబర్చా లని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం సీపీఐ నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తలారి నారాయణస్వామి, ఎ.పద్మావతి జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రమణయ్య సంతోష్‌కుమార్, శ్రీశైలం రాజేష్‌గౌడ్, ఈ.కుల్లాయి స్వామి, రాప్తాడు నియోజక వర్గ సహాయ కార్యదర్శి నీళ్లపాల్ల రామకృష్ణ, బుక్కరాయ సముద్రం మండల కార్యదర్శి బండి రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంత రాయుడు, నగర సిపిఐ సహాయ కార్యదర్శి వి.కృష్ణుడు, అనంతపురం నగర కార్యవర్గ సభ్యులు మున్నా, చిత్రచేడు రామాంజనేయులు, అల్లీపీరా, రైతు సంఘం నాయకులు పబలకుంట వన్నారెడ్డిలు వందలాది మంది రెడ్ షర్ట్ వాలంటీర్లు, అనంతపురం రాప్తాడు, సింగనమల సిపిఐ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు.

## నూతన ఉపాధ్యాయ క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి సవిత

**విశాలాంధ్ర-పెనుకొండ:** పెనుకొండ పట్టణ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పులగూర్ల శ్రీనివాసులు ఉపాధ్య క్యాంటీన్‌ను శుక్రవారం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత ప్రారంభించారు. ఆమె వెంట ఎంపీ పార్థసారథి, బిజెపి జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్, స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### యల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో మంత్రి సవిత

**విశాలాంధ్ర-పెనుకొండ:** మండల పరిధిలోని వెంకటగిరిపాళ్యం గ్రామం నందు శుక్రవారం యల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకమైన పూజలు నిర్వహించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ ఈ విగ్రహ ప్రతిష్టకు మంత్రి ఆర్థిక సహాయం అందజేశారు ,అలాగే వేదపండితులకు సమక్షంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, దేవాలయాన్ని మరల పునరుద్ధరణ కార్యక్రమం గ్రామస్తులు నిర్వహించారు, అనంతరం గ్రామంలో జరుగుతున్న జలజీవన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులను కార్యకర్తలతో కలిసి పర్యవేక్షించారు, మంత్రి సవితమ్మకు దేవాలయ ట్రస్ట్ వారు ఘనంగా సన్మానం చేశారు, అలాగే ఈ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులు పార్థసారథి కూడా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త, ఎంపీపీల మధ్య ఘర్షణ

**విశాలాంధ్ర-చిలమత్తూరు:** మండల పరిధిలోని వీరాపురం పంచాయతీ హుస్సేన్ పురం గ్రామంలో శుక్రవారం ఆ గ్రామ వాసి శివ, టిడిపి నాయకుడు వేణు రెడ్డి, ఎంపీపీ పురుషోత్తం రెడ్డి ఇరువురి మధ్య ఘర్షణ చేసుకొని ఒకరిపై ఒకరు విరుచుకుపడ్డారు, శివ, బాబు రెడ్డి అను ఇరువురు పొలం నుండి వస్తుండగా ఎంపీపీ పురుషోత్తం రెడ్డి మార్గమధ్యలో, శివ కుటుంబీకులపై దూషించడంతో వారి మధ్య వాగ్వాదం జరిగింది దీన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించగా నీతో పనిలేదు నీతో ఎప్పుడో ఎలిమినేట్ చేయాలని చూసాము, ఇంకోసారి మాపై వస్తే ఏదో ఒకటి చేసేస్తామని ఎంపీపీ అన్నారని, అతనితో నాకు ప్రాణహాని ఉందని టిడిపి కార్యకర్త వేణు రెడ్డి విలేకరుల సమావేశంలో చెప్పారు, దీంతో రెచ్చిపోయిన ఇరువురు ఆసుపత్రి పాలయ్యారు ఈ నేపథ్యంలో టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, జడ్పిటిసి మామ నాగరాజు యాదవ్, తదితరులు మాట్లాడుతూ కార్యకర్తల జోలికి వస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉన్న మాపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదు, గత ఎమ్మెల్యే ఎన్నికలలో రౌడీ ముక్కలను గుండాలను వేసుకొని అదే హుస్సేన్ పురంలో అల్లరు చేసి రక్త గాయాలు చేసింది ఎవరో అందరికీ తెలుసని గుర్తు చేశారు. ఎమ్మెల్యే బాలయ్య నాయకులను కార్యకర్తలను ఏకతాటిపై నడిపిస్తూ అభివృద్ధి వైపు అడుగులు వేస్తుంటే, ఓర్వలేక నీచ రాజకీయాలు చేయడమేంటని తగదని హితవు పలికారు.

## యంజేరు సిద్దేశ్వర స్వామి సన్నిధిలో సినీ హీరో మంచు మనోజ్ దంపతులు

**విశాలాంధ్ర-అమరాపురం :** మండలంలోని హేమావతి గ్రామంలో వెలసిన దేశంలోనే ప్రసిద్ధిగాంచిన శ్రీ యంజేరు సిద్దేశ్వర స్వామికి సినీ నటుడు మంచు మనోజ్ దంపతులు మౌనిక రెడ్డి అదేవిధంగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దంపతులు ఉమాదేవిలు కుటుంబ సమేతంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని ఆలయంలోకి ఆహ్వానించి స్వాగతం పలికారు. మంచు మనోజ్ దంపతులకు ఎమ్మెల్యే దంపతులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు. వారు అర్చకుల నుండి ఆశీస్సులు తీసుకున్న అనంతరం మంచు మనోజ్ దంపతులు ఎమ్మెల్యే దంపతులు యంజేరుసిద్దేశ్వర స్వామి ఆలయానికి ఉన్న చరిత్రను ఆలయ అర్చకులను అడిగి తెలుసుకున్నారు. రాజుల కాలంలో రాజులు ఈ ఆలయాన్ని పరిపాలించిన విధి విధానాలను ఆలయానికి ఉన్న విశిష్టతను అర్చకులను అడిగి తెలుసుకోవడంతో పాటు ఆలయంలో ఉన్న నంది విగ్రహాన్ని దేవాలయంలో ఉన్న శివలింగాలని వారు పరిశీలించారు. అదేవిధంగా ఆలయంలో ఉన్న కొలనును వారు పరిశీలించి కొలనులో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి మండల కన్వీనర్లు అమరాపురం మండలం టిడిపి కన్వీనర్ కృష్ణమూర్తి ,సింగల్ విండో అధ్యక్షులు గణేష్ ,మాజీ జెడ్పీటీసీ సభ్యులు నరసింహమూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, తిప్పజ్జ, తిమ్మన్న, మాజీ సర్పంచ్ కుమారస్వామి, ఎంపీటీసీ ఓంకార స్వామి, రామచంద్రప్ప, మాజీ కన్వీనర్ శివరుద్రప్ప, మైనార్టీ అధ్యక్షులు డైరెక్టర్ దాదు, ప్రసాద్, మడకశిర నియోజకవర్గం ఎస్సీసెల్ అధ్యక్షులు జయకుమార్, నాగోవనహళ్లి మంజునాథ్, వలస పంచాయతీ కన్వీనర్ నాగరాజు, కుమార్, నిద్రగట్ట సర్పంచ్ లోకేష్, తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా పాఠశాలను ఎలా ఏర్పాటు చేస్తారు

- వీటిపై ప్రశ్నిస్తే మా పైనే దాడులు చేస్తారా?
- ఫీనిక్స్ గ్లోబల్ పాఠశాల యాజమాన్యంపై ప్రైవేట్ పాఠశాలల యూనియన్ ఫైర్

**విశాలాంధ్ర-బత్తలపల్లి:** ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలను తుంగలో తొక్కుతూ నూతన పాఠశాలను ఏర్పాటు చేశారు... ఇదేమని ప్రశ్నిస్తే మా పైనే దాడులు దౌర్జన్యాలకు దిగుతారా అంటూ ఫీనిక్స్ గ్లోబల్ పాఠశాల యాజమాన్యం పై బత్తలపల్లి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఫైర్ అయింది. శుక్రవారం బత్తలపల్లిలో విద్యాధరి, విజేత, విజ్ఞాన భారతి ,జ్యోతి స్కూల్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అంతా కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన పాఠశాల యాజమాన్యం వేధింపుల పై తమ ఆవేదన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలన్నీ తుంగలో తొక్కుతూ ఎటువంటి అనుమతులు లేకుండా బత్తలపల్లి లో ఫీనిక్స్ గ్లోబల్ పాఠశాలను ఏర్పాటు చేశారని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పేర్కొంది. అనుమతులు లేని విషయాన్ని తాము డిఇఓ, ఎంఈఓ ,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీంతో మాపై పగబట్టిన గ్లోబల్ పాఠశాల యాజమాన్యం కొంతమంది వ్యక్తులను ఏర్పాటు చేసుకుని మా పాఠశాలలపై దాడులకు పాల్పడుతున్నారని వారు వాపోయారు. కొన్ని సంఘాలను ముందు పెట్టి తమను మానసికంగా ఇబ్బందులు చేస్తున్నారని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఆర్టిఐ పేరుతో మమ్ములను చిత్రహింసలు గురి చేస్తూ మా నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారని యాజమాన్యం పేర్కొంది. ఇప్పటికీ అనుమతులు లేకుండా తరగతులు నిర్వహిస్తూ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని వారు ఆశ్చర్యపన వ్యక్తం చేశారు. సాక్షాత్తు మండల విద్యాధికారి అనుమతి లేకుండా నిర్వహిస్తున్న గ్లోబల్ పాఠశాలను సీజ్ చేసిన తిరిగి యథావిధిగా కొనసాగిస్తున్నారని వారు పేర్కొన్నారు . బత్తలపల్లి లో ఎన్రోల్ అయినా విద్యార్థులను వేరే జిల్లాలో ఉన్న యూడీసీలో ఎన్రోల్ చేస్తున్నారని అదేవిధంగా ఆ పాఠశాల నడుపుతున్న స్కూల్ బస్సు కూడా నిబంధనలకు విరుద్ధంగా ఉందన్నారు. గ్లోబల్ స్కూల్ యజమాన్యం నిబంధనలు మేరకు వ్యవహరించకుండా తమ పాఠశాలలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అనుమతులు లేని పాఠశాలలో పిల్లలను చేర్పవద్దని పాఠశాలల యాజమాన్యం విన్నవించింది. ఇప్పటికే గ్లోబల్ పాఠశాలను రెండుసార్లు సీజ్ చేసిన పైరవీలతో తిరిగి పాఠశాల తెరుస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్లోబల్ పాఠశాలకు పూర్తిస్థాయి అనుమతులు లభించే వరకు శాశ్వతంగా మూసివేయాలని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం కోరారు.

## వాల్మీకుల కళ్యాణ మండపానికి స్థలాన్ని కేటాయించండి



**విశాలాంధ్ర-ధర్మవరం:** ధర్మవరం పట్టణంలో వాల్మీకులకు కళ్యాణ మండపము కొరకు ఒక ఎకరా లేదా 50 సెంట్లు స్థలాన్ని ఇప్పించవలసినదిగా కోరుతూ వాల్మీకి సంఘం నాయకులు బోయ రవిచంద్ర మద్దిలేటి తదితర నాయకులు ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ పట్టణంలో వాల్మీకి సంఘం నాయకులకు కళ్యాణ మండపం లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, సంబంధిత అధికారులతో మా విన్నపాన్ని తెలియజేసి స్థలాన్ని ఇప్పించవలసినదిగా వారు కోరారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా వాల్మీకి సంఘమునకు ఎవరూ ఎటువంటి సహాయ సహకారాలను అందించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ మీయొక్క సమస్యను తాసిల్దార్ తోను కమిషనర్ తోను చర్చించి న్యాయం చేస్తానని వారు హామీ ఇచ్చారు. వాల్మీకులకు టిడిపి ఎల్లప్పుడు అండదండలుగా ఉంటుందని తెలిపారు. తదుపరి పరిటాల శ్రీరాములు వాల్మీకి సంఘం నాయకులు ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు చంద్రమోహన్ బాబు సాయి రాజన్న బొట్టు కృష్ణ తోపాటు 100మంది వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో నైపుణ్య కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలి..

### మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలి

### కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**విశాలాంధ్ర-అనంతపురం:** జిల్లాలో నైపుణ్య కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయంలో నిర్వహించిన నైపుణ్య కార్యక్రమంలో అనంతపురం జిల్లా అన్ని జిల్లాల కంటే మెరుగ్గా కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రంలో ప్రథమ స్థానం పొంది బహుమతి గెలుచుకోవడంతో నైపుణ్యం బహుమతులను జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి తదితరులకు అందజేసి జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే మెరుగ్గా కార్యక్రమాలు నిర్వహించి ప్రథమ స్థానం పొంది బహుమతి గెలుచుకోవడం సంతోషకరమన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను వాడుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

**విశాలాంధ్ర-పెనుకొండ :** పెనుకొండ శ్రీ షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ శిల్ప ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి వినాయకులు పర్యావరణ పరిరక్షణ అనే కార్యక్రమంపై విద్యార్థులతో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి ర్యాలీ నిర్వహించారు, ఈ ర్యాలీని ఆర్డీవో ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. మట్టి వినాయకులను వాడుదాం పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ నినాదాలు చేశారు. అనంతరం షిరిడి సాయిబాబా గ్లోబల్ ట్రస్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శిల్ప పాల్గొని ప్రసంగించారు. రాబోయే వినాయక చవితికి అందరూ మట్టి వినాయకులని వాడాలని మన సాంప్రదాయ సాంస్కృతిక అంశాలను రాను రాను మర్చిపోతున్నామని వాటిని మర్చిపోకుండా భవిష్యత్ తరాలకు అందించడం మన బాధ్యత అని తెలుపుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన వినాయకుల నిమజ్జనంలో వాడే రంగులు ప్రతి ప్రమాదకర మని వాటి వలన అనేక దుష్ఫలితాలు వస్తాయన్నారు. వాటిని వాడకుండా జాగ్రత్తగా పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. మన మట్టి, మన నీరు, మన పర్యావరణంపై విద్యార్థులకు వ్యాసరచన వకృత పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు, షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ ద్వారా ప్రతి ఏడాది ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి కంటి చికిత్సలు అలాగే వినికిడి లోపం ఉన్నవారికి జపాన్ దేశం నుంచి మంచి వినికిడి పరికరాలు తెప్పించి లబ్ధిదారులకు అందజేస్తున్నామని ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం, గర్భవతులకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు.

## 24న ఉచిత వైద్య చికిత్స శిబిరం

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని తొగటవీధిలో గల శ్రీ శాంత కళ చౌడేశ్వరి దేవి ఆలయములో ఈనెల 24వ తేదీ ఆదివారం ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే 114వ ఉచిత వైద్య చికిత్స శిబిరం సద్వినియోగం చేసుకోవాలని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం కమిటీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో నిష్ణాతులైన, అనుభవజ్ఞులైన డాక్టర్. వివేక్ కుల్లాయప్ప(దంత వైద్యులు), డాక్టర్ వెంకటేశ్వర్లు(చిన్నపిల్లల వైద్యులు), డాక్టర్ జై దీపునేత (గ్యాస్ట్రో అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్ హైదరాబాద్), డాక్టర్. సతీష్ కుమార్(ఎముకల వైద్య నిపుణులు), డాక్టర్. విట్టల్,(దంత వైద్యులు) డాక్టర్ ప్రణయ్(జన్ట్ నిపుణులు) వారు రోగులకు వైద్య చికిత్సలను అందించి ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు కూడా వివరిస్తారని తెలిపారు. శిబిర దాతలుగా కీర్తిశేషులు రెడ్డిపల్లి సుబ్బమ్మ, రెడ్డిపల్లి రామప్ప జ్ఞాపకార్థం వీరి కుమారుడు రామచంద్ర, సాయి మనోజ్, రాజేశ్వరి వ్యవహరిస్తారని తెలిపారు. ఉచిత వైద్య చికిత్సతో పాటు నెలకు సరిపడు మందులను కూడా ఉచితంగా ఇవ్వబడుతుందని తెలిపారు. బిపి, షుగర్ పరీక్షలు నిర్వహిస్తూ వైద్య చికిత్సలు కూడా అందిస్తామని తెలిపారు. కావున పేద ప్రజలందరూ కూడా ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తప్పక వ్యవహరించాలని, అప్పుడే ఆరోగ్యం కుదుటపడుతుందని తెలిపారు.

## చిన్నారులకు టీకాలే సరైన ఆరోగ్య రక్ష

**విశాలాంధ్ర-ధర్మవరం:** చిన్నారులకు టీకాలే సరి అయిన ఆరోగ్య రక్షక ఉంటాయని ఋషి విద్యాలయ హెడ్మాస్టర్ కరణ్ స్వరూప సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు ఆశా వర్కర్లు ఆరోగ్య కార్యకర్తల ఆధ్వర్యంలో చిన్నారులకు డిటిడి టీకాలను వేశారు. భవిష్యత్తులో పిల్లల ఆరోగ్యం కాపాడుటకు రోగనిరోధక శక్తి పెంపొందించుటకు ఈ టీకాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి, సీఈఓ రవీంద్ర, ఏవో రంగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.